మార్చి 29, 2017

**ప్రగతి కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, బెంగలూరు, కర్ణాటక- జరిమానా విధింపు**

భారతీయ రిజర్వ్ బ్యాంక్ తనకు బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్, 1949లోని సెక్షన్ 47 A (1) (b) రెడ్ విత్ సెక్షన్ 46(4) (సహకార సంఘాలకు వర్తించే) ద్వారా సంక్రమించిన అధికారాలను అనుసరించి - గృహరుణాలు, రియల్ ఎస్టేట్, వాణిజ్య రియల్ ఎస్టేట్ రంగం విష యంలో; ఖాతాదారుల రిస్క్ క్యాటగెరైజేషన్/రిస్క్ ప్రొఫైలింగ్ విషయంలో మరియు పాత అకౌంట్లను అప్ డేట్ చేసే విషయంలో రిజర్వ్ బ్యాంక్ విధించిన నియమనిబంధనలను ఉల్లంఘించినందుకు గాను కర్ణాటకలోని బెంగలూరులో ఉన్న ప్రగతి కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ కు రూ.50,000 (యాభై వేల రూపాయలు) జరిమానాను విధించడం జరిగింది.

భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆ బ్యాంకుకు షోకాజ్ నోటీసులు జారీ చేయగా, దానికి ఆ బ్యాంకు వ్యక్తిగత వివరణ ఇస్తామని తెలియజేయడంతో పాటు రాతపూర్వకంగా సమాధానం ఇవ్వడం జరిగింది. ఈ కేసులోని వాస్తవాలను, బ్యాంకు ఇచ్చిన జవాబును పరిశీలించిన పిమ్మట, ఆ బ్యాంకు నిబంధనలు ఉల్లంఘించినట్లు నిర్ధారణకు వచ్చిన రిజర్వ్ బ్యాంక్ జరిమానా విధిస్తున్నట్లు ప్రకటించింది.

**అనిరుధ డి.జాదవ్**

సహాయ మేనేజర్

ప్రెస్ రిలీజ్: **2016-17/2601**